క్లుప్తంగా

మట్టి సేకరణలో భాగస్వాములు కావాలి


మట్టి సేకరిస్తున్న గూడూరు నారాయణ రెడ్డి

బీబీనగర్: ఢిల్లీలో అమృత వాటిక నిర్మాణం కోసం చేపట్టిన నా దేశం– నా మట్టి కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పలు వీధుల్లో బుధవారం చేపట్టిన మట్టి సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, జంగారెడ్డి, నరోత్తమరెడ్డి, ప్రభాకర్, లక్ష్మారెడ్డి, పరంకుశం, శ్రీధర్, శివకుమార్, రాజేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : ఈ నెల 10న హైదరాబాదులోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న బీసీల సింహగర్జన బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం భువనగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, వంగరి లక్ష్మీనారాయణ, చల్లగురుగుల రఘుబాబు, శ్యాము గౌడ్, గాజుల క్రాంతి కుమార్, యాదగిరిగుట్ట మండలం అధ్యక్షులు అశోక చారి, కీర్తి సత్యనారాయణ, కూర శివకుమార్, రాములు, సతీష్ పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యసేవలు అందించాలి

భువనగిరిటౌన్ : బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యసేవలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, బోడ భాగ్య, పల్లె మధుకృష్ణ, ఇర్లపల్లి ముత్యాలు, అశోక్, జలందర్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని ఫిర్యాదు

భువనగిరి : పట్టణంలోని హరిహరిపుత్ర అయప్ప స్వామి దేవాలయం కమాన్ ఎదుట నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ బీజేపీ నాయకులు బుధవారం పోలీ స్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంతకు ముందు ఆ స్థలాన్ని బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, ఉమాశంకర్ రావు, జనగాం నర్సింహచారి పాల్గొన్నారు.

నిలిచిన రాకపోకలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు వద్ద ఉన్న లోలెవల్ బ్రిడ్జి పైనుంచి మూసీ ప్రవహించడంతో బుధవారం పోచంపల్లి నుంచి బీబీనగర్‌కు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్‌లోని హిమాయత్‌సాగర్, మూసీ గేట్లను తెరిచి దిగువకు నీరు వదలడంతో మూసీకి వరద పోటెత్తింది.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరు గ్రామంలో బుధవారం పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, శంకరయ్య, దశరథ, వెంకటేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి బోనాలు

భువనగిరి : వలిగొండ మండల కేంద్రంలో ముదిరాజుల ఆధ్వర్యంలో బుధవారం పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమన బోయిన సతీష్ , కూర నర్సింహా, శంకరయ్య, బోళ్ల రామచెంద్రొ,తాల్ల శ్రీనివాస్ , ఆంజయ్య ,యాట శంకర్సయ్య పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియానికి విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరి : పట్టణంలోని ఇండోర్ స్టేడియానికి సంబంధించిన విద్యుత్ బిల్లు చెల్లించలేదని అధికారులు బుధవారం స్టేడియానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. విద్యుత్ కట్ చేయడంతో క్రీడాకారు నిరాశతో వెనుదిరిగారు. సంబంధిత అధికారులు ఇండోర్ స్టేడియం నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని క్రీడాకారులు కోరుతున్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ గ్రౌండింగ్ పర్పస్‌లో భాగంగా రూ.3.6 లక్షలలో గందె రజిని ఏర్పాటు చేసిన కారం, పిండి గిర్ని యూనిట్లను బుధవారం ఏపీఎం వెంకటేశ్వర్లుతో కలిసి సర్పంచ్ పేలపూడి మధు ప్రారంభించారు. కార్యక్రమంలో వీఓఏలు బండ రామనర్సయ్య, జిట్ట మంజుల, బోయపల్లి సైదులు, ఓర్సు నాగులు, జిట్ట పాపమ్మ, తొంట ఐలమ్మ, కోక సవిత, పార్వతమ్మ, మురారిశెట్టి సత్తమ్మ, కొమ్ము మంజుల, ఎర్ర ఈరమ్మ, చిందాల జయమ్మ, లాస్య, రామనరసమ్మ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

జిల్లావ్యాప్తంగా పలు పాఠశాలల్లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. అనంతరం పాఠశాలల్లో ఉట్లు కొట్టే కార్యక్రమంతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


భూదాన్‌పోచంపల్లి : లిటిల్‌ఫ్లవర్‌స్కూల్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారులు



భువనగిరి : సాధన హైస్కూల్‌లో ఉట్టి కొడుతున్న విద్యార్థులు


బీబీనగర్: మహాదేవ్‌పురంలో ..


మోత్కూరు : శివశివాని స్కూల్‌లో..


యాదగిరిగుట్ట: రాధాకృష్ణుల వేషాధారణలో విద్యార్థులు


బొమ్మలరామారం : రాధా కృష్ణుల వేషధారణలో విద్యార్థులు


రామన్నపేట : కృష్ణవేణి హైస్కూల్‌లో..


తుర్కపల్లి : విశ్వ భారతి గ్లోబల్ స్కూల్‌లో..


భువనగిరి : దేదీప్య హైస్కూల్‌లో ..


చౌటుప్పల్ : కృష్ణవేణి స్కూల్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారులు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

భువనగిరి : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వలిగొండ మండలంలోని దుప్పెల్లి గ్రామంలో రూ. 30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 5 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్, యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్సం అండాలు నర్సింహ, మండల రైతు బంధు సమితి కన్వీనర్ పనుమటి మమత నరేందర్ రెడ్డి , బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి , ఆత్మకూర్ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, గోరె భిక్షపతి, ఉప్పలయ్య, ఎమ్మె లింగస్వామి, కన్నెబోయిన రాజేశ్వర్, నర్సయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.


తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గంలో ఏడు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ.20కోట్ల మంజూరయ్యాయని ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యిందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నూతన చెక్‌డ్యామ్‌లకు నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

రామన్నపేట : ప్రజా సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రానికి చెందిన వివిధపార్టీల నాయకులు బుధవారం రామన్నపేట పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో బొడ్డు శంకరయ్య, కళ్లెం ఎల్లయ్య, గాదె నర్సింహ, బొడ్డు నర్సింహ, అశోక్, సల్ల నవీన్, చిత్రగంటి మత్స్యగిరి, కళ్లెం ఉపేందర్, గాదె వెంకటయ్య, గట్టు సైదులు, తలారి రాములు, గాదె శ్రీను ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, మార్కెట్ వైస్‌చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, పట్టణఅధ్యక్షుడు పోతరాజు సాయి, కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బందెల రాములు, రామిని రమేష్, దండుగుల సమ్మయ్య, బొడ్డు అల్లయ్య, ఇనాయతుల్లాబేగ్, అస్లాంబేగ్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐటీ వింగ్ రాష్ట్ర కన్వీనర్ ప్రవీణ్ చంద్ర అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో చే-భగత్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టడీ సర్కిల్‌లో ఆయన పాల్గొని మాట్లాడా మాట్లాడారు. బీజేపీ మోసపూరిత సందేశాలను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు యువకులు నిలదీయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడ్యుకేషన్ కమిటీ కన్వీనర్ మాటూరు బాలరాజు, డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, నరసింహ, పోతరాజు జహంగీర్, వెంకటేష్, జలంధర్, బోడ భాగ్య, లలిత, సలీం పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

సంస్థాన్ నారాయణపురం: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలులో విఫలమైన బీఆర్‌ఎస్, బీజేపీలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర బుధవారం బోడమర్లగడ్డ, గుజ్జ, మల్లారెడ్డిగూడెం, రాజన్నబావి, గొల్లగూడెం, అల్లందేవిచెర్వు, సర్వేల్, మర్రిగూడ గ్రామాల మీదుగా సాగింది. ఈ సందరర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టనున్న పథకాలను వివరించారు. ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చలమల్ల నర్సింహారెడ్డి, గూడూరు వెంకట్‌రెడ్డి, రాసమళ్ల యాదయ్య, చిలుకూరి అంజయ్య, మందుగుల బాలకష్ణ , అక్బర్ అలీ, మండల కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, బుజ్జి , జింకల మారయ్య, ప్రజ్ఞనాయక్, దేపా ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.


కరపత్రాన్ని అందజేస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి

సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆగ్రహం

చౌటుప్పల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల సమాచారాన్ని ఇవ్వకుండా అవమానిస్తున్నారని పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాలకు మంజూరైన గొర్రెల యూనిట్‌లు వచ్చిన వెంటనే అమ్ముకుంటున్నారని పెద్దకొండూర్ సర్పంచ్ కాయితి రమేష్ తెలిపారు. గొర్రెల యూనిట్‌లు అమ్ముకున్నప్పటికీ ప్రతినెల వచ్చే దాణ ఎటుపోతుందని ప్రశ్నించారు. గృహలక్ష్మి నిబంధనలు తెలియజేయాలని అల్లాపురం సర్పంచ్ కొలను శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గ్యాస్ ఏజెన్సీలు డోర్ డెలివరీల పేరిట వినియోగదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నా పట్టించుకునేవారే కరువయ్యారని పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం సభ దృష్టికి తీసుకొచ్చారు. త్వరలోనే డీలర్లతో సమావేశం నిర్వహించి వసూళ్లను నియంత్రిస్తామని తహసీల్దార్ హరికృష్ణ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

ధరల పెరుగుదలతో పేదలపై భారం

భూదాన్‌పోచంపల్లి : ధరల పెరుగుదలతో పేదలపై భారం పడుతునందని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కోట రాంచంద్రారెడ్డి అన్నారు. పెరిగిన ధరలకు నిరసనగా బుధవారం పట్టణ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో మోదీ ప్రభుత్వం ధరలు పెంచడం తప్పా, సామాన్య ప్రజల సంక్షేమానికి చేసిందేమి లేదని విమర్శించారు. అర్హులందరికి డబుల్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, పురుషోత్తంరెడ్డి, రాంరెడ్డి, జంగారెడ్డి, కోట జనార్దన్‌రెడ్డి, షేక్ అలీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

మోత్కూరు : సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం తిరుమలగిరిలోని ఆయన నివాసంలో మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు రూ. లక్ష ఆర్థికసాయం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మోత్కూరు మండల అధ్యక్షుడు పి.రమేష్, పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, మాజీ మార్కెట్ చైర్మన్లు కొణతం యాకూబ్‌రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు కొండా సోంమల్లు, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య, కౌన్సిలర్ పురుగుల వెంకన్న పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

అడ్డగూడూరు : మండలంలో 25మంది బీసీలకు మంజూరైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తిరుమలగిరిలోని ఆయన నివాసంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరామలఅయోధ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి


సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆలేరురూరల్ : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ అశోక్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడం లేదని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జ్యోతిప్రవీణ్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్యవెంకటేష్, ఎంపీఓ పద్మజ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీపీ

గుండాల : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న గోదావరి జలాలు రంగు మారి ఉన్నాయని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. గ్రామ పంచాయతీలోని వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి ప్రజలకు మంచి నీరు అందించాలని కోరారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో గుంతలు తీస్తే ఆయిల్‌ఫామ్ సాగు చేయడానికి అవకాశం ఉందని జిల్లా అధికారులు తెలిపినప్పటికి మండల స్థాయి అధికారులు తమకు సమాచారం లేదని చెప్పడంపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో సర్వసభ్య సమావేశం నిర్వహించక పోవడంతో కాంగ్రెస్ సభ్యులు సమావేశాన్ని వాకౌట్ చేసి వెళ్లి పోయారు. సమావేశంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు, సర్పంచ్‌లు హేమలత, రేఖ, విజితారెడ్డి, మలిపెద్ది మాధవి , గోపాల్‌దాస్ భిక్షమమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ తాండ్ర అమరావతి

సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 10న జమియతే ఉలేమాయే హింద్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా పీర్ షబ్బీర్ అధ్యక్షతన నిర్వహించనున్న బహిరంగ సభ ను విజయవంతం చేయాలని జమియతే ఉలేమాయే హింద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా పీర్ ఖలీల్ పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరిలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా సయ్యద్ అక్బర్, మౌలానా ఫెరోజ్, మౌలానా బఖయతుల్లాహ్, మౌలానా జుబైర్, మౌలానా కలీముల్లా, ముఫ్తీ అజర్, హాఫిజలు అహ్మద్, కరమతుల్లా, ఇబ్రహీం, అతహర్, బడే సహాబ్,హాజీ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ఈ నెల10న నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ముస్లిం సంఘం నాయకుడు ముజాహిద్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో ముస్లీం సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ రహీంషరీఫ్, రిజ్వాన్, గౌస్‌ద్దీన్ ఖురేషి, యూసఫ్, అమాన్, అడ్డు, మదార్, బడేసాహబ్‌పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

చౌటుప్పల్ : హెచ్‌ఎండీఏ నుంచి మండలానికి రూ. 25కోట్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌ల ఫోరమ్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మునగాల ప్రభాకర్‌రెడ్డి , సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, గిర్కటి నిరంజన్‌గౌడ్, సర్పంచ్‌లు రామకృష్ణ, వాకిటి భూలక్ష్మి భూపాల్‌రెడ్డి, రిక్కల ఇందిరాసత్తిరెడ్డి, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల శ్రీకాంత్, చౌట వేణుగోపాల్, చక్రం జంగయ్య, కొండయ్య, ఎలువర్తి యాదగిరి, సైదులు పాల్గొన్నారు

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

ఆలేరురూరల్ : బూటకపు మాటలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని రాష్ట్ర రైతు సంఘాల నాయకులు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో రాష్ట్ర సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు మామిడాల సోమయ్య అధ్యక్షతన జిల్లా సంయుక్త మోర్చా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకుడు కొల్లూరి రాజయ్య మాట్లాడుతూ రైతులు పండించిన అన్నిరకాల పంటలకు గిట్టుబాట ధర కల్పించి దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, కల్లెపు అడివయ్య, ఉప్పలయ్య, నుంచు దేవయ్య, అంజయ్య, గణేష్, సత్యరాజయ్య, అంజిబాబు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జ్ శేఖర్‌రెడ్డి, కరస్పాండెంట్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ విశ్వనాథం, భాను, వంగూరి స్వాతి, పాష, సంధ్యారాణి, శైలజ, సుమలత, బద్రి, కృష్ణ, లావణ్య, విద్యార్థులు రాంచంద్రన్, కృష, వర్షిత, వర్షిణి, శ్రీతేజ పాల్గొన్నారు.


స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

మత్స్య సహకార సంఘం ఎన్నికలు వాయిదా

గుండాల : మండలంలోని మసాన్‌పల్లిలో బుధవారం జరగాల్సిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు వాయిదా పడ్డాయి. సంఘంలో ఉన్న దొంగ ఓట్లు తొలగించాలని డిమాండ్ చేస్తూ మత్స్యకార్మికులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. దీంతో ఎన్నికల నిర్వహణ కోసం వచ్చిన అధికారులు ఎన్నికను వాయిదా వేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఫరీద్‌అహ్మద్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, ఎస్‌ఐ యాకన్న పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

మోత్కూరు : అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగేశ్వర్ అన్నారు. ఇటీవల నియోజకవర్గవ్యాప్తంగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుల అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాంబాబు బొడ్డుపల్లి మైసయ్య, నవీన్‌కుమార్, రామకృష్ణ, సుదర్శన్, ముత్తయ్య, పరమేష్ పాల్గొన్నారు.

ఏఐవైఎం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సతీష్‌యాదవ్

యాదగిరిగుట్ట: అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణానికి చెందిన ముక్కెర్ల సతీష్‌యాదవ్‌ను నియమిస్తూ ఆ మహాసభ జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ బుధవారం నియామక పత్రం అందజేశారు. మండల అధ్యక్షుడిగా పసల బాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర్ల నర్సింహ, సెక్రటరీ జనరల్‌గా శెట్టి మధులను నియమించినట్లు ప్రకటించారు.

సంక్షిప్త సమాచారం

బైరు మల్లయ్యకు నివాళి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బైరు మల్లయ్య వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాగీరు కిష్టయ్య, నాయకులు బత్తుల లక్ష్మయ్య, మారగోని అశోక్, అంతటి అశోక్, బత్తుల శ్రీశైలం, గోపగోని లక్ష్మణ్, ఉష్కాగుల శ్రీనివాస్, అంజయ్య, కొంతం శ్రీనివాస్, ముత్యాలు, సాలయ్య ఉన్నారు.

బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

భూదాన్‌పోచంపల్లి : అన్ని రాజకీయ పార్టీలు టికెట్ల కేటాయింపులో బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ బీసీలను విస్మరించిందన్నారు. బీసీలను మోసం చేసే పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికలలో చిత్తుగా ఓడించాలన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్ గ్రామానికి చెందిన పనగట్ల వెన్నెలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 35 వేల చెక్కును బుధవారం బీఆర్‌ఎస్ నాయకుడు అన్నారం రాజు అందజేశారు. కార్యక్రమంలో సుభాష్, భాను, రఘు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

భువనగిరి : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని స్థానిక జీనియస్ హైస్కూల్ ఉపాధ్యాయులను బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పడమటి జగన్మోహన్‌రెడ్డి, క్లబ్‌ప్రతినిధులు శెట్టి బాలయ్య యాదవ్, చెన్న లక్ష్మణ్, ఆగేశ్వర్‌రావు, వేమూరు అశోక్, వెంకటేశం, బండారు శ్రీనివాస్‌రావు, మోహన్‌రెడ్డి, నర్సింగ్ రావు, ప్రసాద్, పాండురంగం, రోహిణి, సంజీవ రెడ్డి, రామయ్య, పెంటయ్య పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ బహూకరణ

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామానికి లయన్స్ క్లబ్ జనగామ ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్స్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గూడ రాజబోస్ గౌడ్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ ఉపేంద్రరవీందర్ గౌడ్, గడ్డమీది పాండరి, ఉప సర్పంచ్ రవి గౌడ్, రామకృష్ణ, శ్రీకాంత్, బడక మల్లయ్య పాల్గొన్నారు.

గోశాలకు పశుగ్రాసం అందజేత

భువనగిరి : వలిగొండ మండలంలోని టేకుల సోమారంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలోని గోశాలకు గోకులాష్టమిని పురస్కరించుకుని భువనగిరి వాసవి క్లబ్ సౌజన్యంతో గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ట్రాక్టర్ గడ్డి, కూరగాయలు,పండ్లు, వికలాంగులకు పండ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా అధ్యక్షుడు చీకటి మల్ల రాములు, భువనగిరి అధ్యక్షుడు ఆకుల రమేష్,మాజీ డిప్యూటీ చైర్మన్ మంచాల రుషికేశ్, మాజీ అధ్యక్షుడు మంచికంటి రవి, జంగాల హనుమంతు, చీకటిమల్ల వెంకటేశ్వర్లు, గజ్జెల శ్రీధర్ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

రామన్నపేట : వివిధ డిమాండ్ల సాధనకోసం ఈనెల 11 నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టనున్న సమ్మెకు సంబంధించిన నోటీసును సీఐటీయూ నాయకులు బుధవారం రామన్నపేట ఐసీడీఎస్ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సిరెడ్డి , పాష, వెంకట్‌రెడ్డి, సోములు, వెంకటేశం పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

మోటకొండూర్: మండలంలోని వర్టూర్ గ్రామంలో దళిత బంధు దరఖాస్తులను ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ బుధవారం పరిశీలించారు. ఆయనతో పాటు కార్పొరేషన్ సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్, సర్పంచ్ సుదగాని సత్తమ్మ, భైరోజు వెంకటాచారి, సుదగాని రామదాసు, ఝింపల్ల సునీల్, నెమ్మాని పద్మ, కిషన్ పాల్గొన్నారు.

పంచతంత్ర పుస్తకం ఆవిష్కరణ

భువనగిరి: డాక్టర్ ఎస్‌కే అబ్దుల్ ఘని రచించిన హిందీ కథలు, పంచతంత్ర పుస్తకాన్ని బుధవారం డీఈఓ నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఆలేరుకు చెందిన భూషపాక రాములు,ఉషారాణి దంపతులు ఈ పుస్తకాలను ప్రచురించి పంపిణీ చేశారు.